123049



**FOUR YEAR B.A./B.Com./B.Sc./B.C.A./B.B.A./ B.Music/B.Dance /B.A.(O.L)/ B.H.M./B.VOCATIONAL IN DAIRYING AND ANIMAL HUSBANDARY/B.VOCATIONAL IN HORTICULTURE (ALL GROUPS) DEGREE**

**EXAMINATION, DECEMBER - 2023**

**CHOICE BASED CREDIT SYSTEM**

**FIRST SEMESTER**

**PART - I(A) - (GENERAL TELUGU)**

**PAPER -I- Sahithi Sourabham**

***(Under CBCS New Regulation w.e.f. the academic year 2023-24)***

**Time : 3 Hours** **Max. Marks : 75**

**విభాగము–అ**

**I.** సంక్షిప్త సమాధాన ప్రశ్నలు ఐదింటికి జవాబులు వ్రాయండి. **( 5×5=25)**

1. ఉద్యోగుల పట్ల రాజు వ్యవహరించవలసిన తీరుని వ్రాయండి.

2. ఈ క్రింది పద్యాలలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలను వ్రాయండి. **(2½×2=5)**

   అ) జగన్నుత గర్వము దుర్విమోహమున్

   ఆ) దయ నయ్యయి కాలము దప్పకుండగన్

   ఇ) జరుప సాగే బ్రహ్మచర్య దీక్ష

   ఈ) మూడు మూర్తులకు గూడ కూడు లేదు

3. గుర్రం జాషువా కవిని పరిచయం చేయండి.

4. కళ్యాణ సుందరి జగన్నాథ్‌ని పరిచయం చేయండి.

5. త్రిపురనేని గోపీచంద్‌ని పరిచయం చేయండి.

6. తిరుమల రామచంద్ర గురించి పరిచయం చేయండి.

7. ఈ క్రింది పదాలలో రెండింటికి సంధి కార్యాలు వ్రాయండి. (విడదీసి, సంధి, సూత్రం వ్రాయండి). **(2½×2=5)**

   అ) అమాయకు డెల్ల

   ఆ) మనుజుడెట్లు

   ఇ) కాపురముండె

   ఈ) నిరంతరాంతర

8. ఈ క్రింది పదాలలో **రెండింటికి** సమాసాలు వ్రాయండి. (2½×2=5)

అ) అసాధ్యం

ఆ) అరుంధతి సుతుడు

ఇ) నల్దిక్కులు

ఈ) ముప్పది మూడుకోట్ల దేవతలు

9. ఈ క్రింది పద్యంలో అలంకారాన్ని గుర్తించి లక్ష్య,లక్షణ సమన్వయం చేయండి. (1×5=5)

వాని రెక్కల కష్టంబు లేనినాడు
సస్యరమ పండి పులకింప సంశయించు
వాడు చెమ్మటలోడ్చి ప్రపంచమునకు
భోజనము బెట్టు వానికి భుక్తి లేదు.

10. ఈ క్రింది పదాలలోని దోషాలను సవరించండి. (2½×2=5)

అ) కశాయి

ఆ) పరుశమ్

ఇ) యిమానం

ఈ) పయిరు

**విభాగము - ఆ**

**II.** అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి. **(5×10=50)**

11. ఈ క్రింది పద్యంలో **ఒకదానికి** ప్రతిపదార్థ తాత్పర్యం వ్రాయండి. **(1×10=10)**

అ) "కడుఁజనువాఁడునై పురుష కారియు దక్షుఁడునైన మంత్రి పెం
పదరఁగ రాజ పుత్రుల మహాధనవంతులఁజేసి వారిలో
నొడఁబడి పక్షమేర్పడఁగ నుండఁడుగా, ధనమెట్టి వారికిం
గడు కొని చేయకుండునె జగన్నుత! గర్వము దుర్విమోహమున్"

**(లేదా)**

ఆ) పూప వయస్సులో వలసపోయిన చక్కని తెల్గు కైతకున్
బ్రాపకమిచ్చినట్టి రఘునాథ నృపాలకు డెలియున్న తం
జాపురి మండలంబునకు జక్కగ దక్షిణ భాగ భూములన్
గాపురముండె నప్పరమ గర్భ దరిద్రుడు నీతిమంతుడై

12. అ) ప్రజాపాలనలో రాజులు పాటించాల్సిన ధర్మాలేవో వివరించండి. **(1×10=10)**

**(లేదా)**

ఆ) గబ్బిలం సారాంశాన్ని వివరించండి.

13. అ) అసమర్థుని జీవయాత్ర నవలలో మనో విశ్లేషణాత్మకతను వివరించండి. **(1×10=10)**

**(లేదా)**

ఆ) పెద్దకుటుంబాలలోని మహిళల జీవన పరిస్థితులను కళ్యాణసుందరీ జగన్నాథ్ వర్ణించిన తీరును వివరించండి.

14. అ) సీతారామారావు పాత్రను గురించి వివరించండి. **(1×10=10)**

**(లేదా)**

ఆ) వేటూరి ప్రభాకరశాస్త్రి గారి పాండిత్యం గురించి వ్రాయండి.

15. అ) ఉపమ, రూపక అలంకారాలను లక్ష్య, లక్షణ సమన్వయం చేయండి. **(1×10=10)**

**(లేదా)**

ఆ) చంపకమాల పద్యానికి గణ విభజన చేసి, లక్ష్య, లక్షణ సమన్వయం చేసి చేయండి.

---

# FOUR YEAR B.A. HONOURS DEGREE EXAMINATION, JUNE/JULY - 2024

## CHOICE BASED CREDIT SYSTEM

## SECOND SEMESTER

## PART - II : GENERAL TELUGU

## PAPER-II : Srujanaatmak Arachana

*(Under CBCS New Regulation w.e.f the academic year 2023-24)*

**Time : 3 Hours** **Max. Marks : 75**

భాగము–ఎ

క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 8వ ప్రశ్న తప్పనిసరిగా సమాధానం వ్రాయండి. **(5×5=25)**

1. సంశ్లిష్ట వాక్యం గురించి వ్రాయండి.
2. అనువాద ప్రమాణం గురించి వివరించండి.
3. వార్తల్లో శీర్షిక ప్రాధాన్యాన్ని వివరించండి.
4. జంఘాల శాస్త్రి తెలుగు భాష గురించి ఏమని ప్రశంసించాడు?
5. మైక్రో బ్లాగింగ్ ప్రయోజనాలు ఏమిటి?
6. యాంకరింగ్ లక్ష్యాలను వ్రాయండి.
7. భౌబౌ వాదం గురించి వ్రాయండి.
8. క్రింది ఆంగ్లభాగం తెలుగులోకి అనువదించండి.

   Truth is always bitter. One cannot call a spade and get away with it. One has to sugarcoat the bitter truth to avoid unpleasantness and bickering. A blind man cannot always be addressed as a blind man, nor can a thief be called in his presence. One must be careful and say what one wants in the best possible way. But that does not mean that falsehood should be adopted as a way of life to avoid trouble.

భాగము - బి

క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయండి. (5×10=50)

9. అ) భాషా లక్షణాలను వివరించండి.

(లేదా)

ఆ) అర్థాన్ని అనుసరించి ఏర్పడే వాక్యాలను తెలపండి.

10. అ) అనువాదంలో వ్యాకరణ సమస్యలను చర్చించండి.

(లేదా)

ఆ) అనువాద ఆవశ్యకతను లేదా ప్రాధాన్యాన్ని తెలపండి.

11. అ) వార్తా రచనను గురించి విశ్లేషణాత్మక వ్యాసం వ్రాయండి.

(లేదా)

ఆ) పోడ్కాస్టింగ్ (PODCASTING) అంటే ఏమిటి? వివరించండి.

12. అ) వ్యాస భేదాలను తెలియజేయండి.

(లేదా)

ఆ) స్వభాష వ్యాసంలో జంఘాల శాస్త్రి చెప్పిన అంశాలు ఏవి?

13. అ) వికీపీడియాలో రాసేటప్పుడు చేయకూడనివి ఏమిటి?

(లేదా)

ఆ) సోషల్ మీడియా వలన సమాజానికి కలిగే ప్రతికూలతలను వివరించండి.

192385

[Total No. of Pages : 2

1-05-R20

# THREE YEAR B.A./B.Com./B.Com. (Specialisation) /B.Sc./B.Sc.(Home Science)/ B.Music/B.Dance/B.H.M./B.Sc. Degree in Web Enabled Technologies B.Sc. In Horticulture/B.Sc. In Paramedical Technologies/B.C.A.In Big Data and Machine Learning/B.C.A. In Artificial Intelligence and Data Science DEGREE EXAMINATION, DECEMBER - 2023

## CHOICE BASED CREDIT SYSTEM

## FIRST SEMESTER

## PART - I(B) : ANOTHER LANGUAGE - TELUGU

## PAPER - I : OLD POETRY AND GRAMMAR

*(Under Regulation 2020-21 Supplementary)*

*(For Candidates who appeared in 2020-2023 batch only)*

**Time : 3 Hours** **Max. Marks : 75**

### విభాగము–అ

క్రింది వానిలో ఏవైనా ఐదింటికి సమాధానాలు వ్రాయండి. వానిలో 3 మరియు 4 ప్రశ్నలకు తప్పనిసరిగా సమాధానములు రాయవలెను. (5×5=25)

1. ప్రభువులు ఎలాంటి అధికారుల నియామకాల్లో శ్రద్ధ వహించాలి?

2. రాజు సభలో సేవకులు ఎలా ఉండాలి?

3. క్రింది వానిలో **ఒకదానికి** సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి.
   - అ) తుదిబోయి చేటు నిందయు వచ్చున్.
   - ఆ) కలసి పలుక వలయు ధరణీసు కడన్.

4. క్రింది వానిలో **ఒకదానికి** సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి.
   - అ) ఋణములిత్రై యుత్తమ బుద్ధిన్.
   - ఆ) ధరాజనులకు గర్ణగోచరము గాకుండన్.

5. రావణుడు తన వైభవాన్ని గురించి సీతతో ఏమని చెప్పాడు.

6. ధౌమ్యుడు పాండవులకు ధర్మోపదేశం చేసిన విధానాన్ని తెలియచేయండి.

7. బాలచంద్రున్ని చూసి నలగామరాజు సైనికులు భయపడిన విధమెట్టిది.

8. త్రిజట స్వప్న వృత్తాంతమును వివరించండి.

9. యణాదేశ, శ్చుత్వ సంధులను గురించి వ్రాయండి.

10. ఛేకాను, అంత్యాను ప్రాస అలంకారములను వివరించండి.

## విభాగము – ఆ

క్రింది వానిలో అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి. **(5×10=50)**

**11.** క్రింది పద్యములలో **ఒకదానికి** సమగ్ర వ్యాఖ్య వ్రాయండి.

అ) వదలక బుద్ధి నంతరరి వర్గము నోర్చి జితేంద్రియుండవై
మొదలన దేశకాలబలముల్ మరి దైవ బలంబు గల్గి భూ
విదిత బలుండవై యాహిత వీరుల నోర్వగ నుత్సహింతె దు
ర్మదమలినాంధ చిత్తుల బ్రమత్తుల నింద్రియ నిర్జితాత్ములన్.

(లేదా)

ఆ) ఎండకు వానకోర్చి, తనయిల్లు ప్రవాసపు జోటు నాక, యా
కొండు, నలంగుదున్, నిదురకుం దరి దప్పెడు, డప్పి పుట్టె,నొ
క్కండన యెట్లొకో యనక కార్యము ముట్టినచోట నెలినా
తం డొక చాయ చూపినను దత్పరతం బని సేయు టొప్పగున్.

**12.** అ) నన్నయ తెలిపిన రాజనీతి ఎట్టిది?

(లేదా)

ఆ) 'కుచేలో పాఖ్యానము' ఇతివృత్తాన్ని వివరించండి.

**13.** అ) సీతా రావణ సంవాదం ఆధారంగా మొల్ల కవితా రీతులను పేర్కొనండి.

(లేదా)

ఆ) ధౌమ్య ధర్మోపదేశము ఆధారంగా తిక్కన రచనా విధానాన్ని తెలియజేయండి.

**14.** అ) ధౌమ్యుడు చెప్పిన సేవకుని ధర్మాలను వివరించండి.

(లేదా)

ఆ) బాలచంద్రుని పరాక్రమాన్ని వివరించండి.

**15.** అ) ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి సమాసాలను సోదాహరణంగా వివరించండి.

(లేదా)

ఆ) సీసం మరియు ముత్యాల సరాలను వివరించండి.

---